"హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో '

ఘనంగా ముగిసిన సౌత్ జోన్ షూటింగ్ పోటీలు

– క్రీడాకారులన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి : పాఠశాల సీఈవో ప్రతాప్ రెడ్డి

– చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమే : జి.ఎం. సుబ్బారెడ్డి

గార్లదిన్నె, నేటి శుభోదయ ::: గత రెండు రోజులుగా సింగనమల మండల పరిధిలోని లోలూరు గ్రామం నందు ఉన్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడామైదానంలో జరుగుతున్న ఐదవ సబ్ జూనియర్ సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలు ఘనంగా సోమవారం ముగిశాయి . ముగింపు కార్యక్రమానికి హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సీ.ఈ.వో ప్రతాపరెడ్డి హాజరై గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం చేశారు. చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని నిత్యం క్రీడలు సాధనం చేయడం ద్వారా ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏ.జీ.ఎం. శంకర్ నారాయణ క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని , క్రీడల వలన ఒత్తిడి తగ్గి ఉత్సాహం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశరాముడుని ప్రత్యేకంగా శాలువాతో అభినందించారు. పోటీలకు సహకరించిన హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జి.ఎం. సుబ్బారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అబ్జర్వర్ చంద్రశేఖర్ , పోటీల నిర్వాహకుడు నాగరాజా , కోశాధికారి విజయ్ కుమార్ , సభ్యులు నాగరాజు , శౌరి కుమార్ , సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోతి , సునీత, సరిత, జానకి , నాగవేణి , తేజస్విని తదితరులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు. సబ్ జూనియర్ బాలుర విభాగంలో విజేతలుగా ఆంధ్ర ప్రదేశ్ , ద్వితీయ విజేతగా పుదుచ్చేరి , తృతీయ విజేతగా తెలంగాణ జట్లు నిలిచాయి. బాలికల విభాగంలో విజేతగా ఆంధ్రప్రదేశ్ , ద్వితీయ విజేతగా పుదుచ్చేరి తృతీయ విజేతగా కర్ణాటక జట్లు నిలిచాయి.

క్షయ రహిత సమాజమే మన లక్ష్యం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 27 నేటి శుభోదయ :జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని క్షయ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో క్షయ రహిత గ్రామపంచాయతీలకు జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కిరణ్ కుమార్ చేతుల మీదుగా అవార్డుల ప్రధానోత్సవం జరిగినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....క్షయ రహిత సమాజమే మన అందరి లక్ష్యం అన్నారు.కేవలం 18 గ్రామపంచాయతీలే కాకుండా జిల్లాలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల్లో పట్టణాల్లో క్షయ రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు.డీఎంహెచ్ఓ మాట్లాడుతూ....టిబి ముక్తభారత్ అభియాన్ 1.0 గత సంవత్సరం 28వ తేదీ మే నెలలో ప్రారంభించడం జరిగింది.దీనిలో భాగంగా జిల్లాలో 3,42,889 మంది జనాభాను టార్గెట్ గా నిర్ణయించగా,88000 మందికి మొబైల్ ఎక్స్రే ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది.13000 మందికి సిబి నాట్ ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది.వీరిలో 489 మందికి క్షయ పాజిటివ్ గా నిర్ధారణ కాగా,పాత క్షయ వ్యాధిగ్రస్తులు1255 ఉన్నారు.ఈ సంవత్సరం మార్చి 24వ తేదీన టీబి ముక్తభారత అభియాన్ 2.0 ను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లాలో112 గ్రామాలలో మూడు డిజిటల్ ఎక్స్రె మిషన్ లు,8 టీబీ నాట్ మిషన్ల ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంలో ఇంకా హెచ్ఐవి,హెచ్బీఎస్ ఏజీ,వైడల్,హెచ్బి,బిపి,ఆర్ బి ఎస్ మొదలగు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.సందర్భనలో 205 ఎక్స్రే పరీక్షలు నిర్వహించడం జరిగింది.టిబి ముక్త్ గ్రామపంచాయతీలకు ఇచ్చిన అవార్డ్స్ ను సర్పంచులతోపాటు,వైద్యాధికారులు స్థానిక గ్రామనికి చెందిన ఆశా కార్యకర్తలు ఉన్నారు.2026 సంవత్సరంకి 18 గ్రామ పంచాయతీలు ఈ అవార్డులను పొందినవి.వీటిలో పోతునూరు,తాళ్ల రామడుగు సిల్వర్ అవార్డు పొందినవి. మిగిత జీపీలు కాంస్య అవార్డు పొందినవి.టీబీముక్త్ గ్రామ పంచాయతీల ముఖ్య ఉద్దేశ్యం గ్రామాలలో టిబి వ్యాది నియంత్రణ చేపట్టడం,కొత్త కేసులు నమోదు కాకుండా ముందస్తు పరీక్షలు చేయడం,టిబి పై అవగాహన చేయడం,టిబి వ్యాధిగ్రస్తులకి సరిఅయిన చికిత్స అందిచడం.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చేతులమీదుగా టిబి ముక్త్ భారత అభియాన్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.క్షయ వ్యాధి నియంత్రణలో జిల్లాలో అంకితభావంతో పనిచేసిన సిబ్బంది రేడియో గ్రాఫర్ కాలేద్,ఎస్ టి ఎస్ లు స్రవంతి,పద్మ,టీబీహెచ్బీలు ఏ జెన్ అహ్మద్,విజయ మాల,ల్యాబ్ టెక్నీషియన్ స్వరాజ్యలకు మేమశీటోలు అందించడం జరిగింది.ఇంకాఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సాయా గౌడ్,డిఆర్డిఏ పిడి సాయన్న,డిఎంహెచ్ఓ రాజశ్రీ,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్,జిల్లా క్షయ నియంత్రణ అధికారి డా.దేవి నాగేశ్వరి,జిల్లా అధికారులు,గ్రామ సర్పంచ్లు,పంచాయతీ సెక్రటరీలు,వైద్య సిబంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జాలపల్లి రేషన్ డీలర్‌పై కఠిన చర్యలు

తీసుకోవాలని జిల్లా కలెక్టర్,ఉన్నతాధికారులకు ఫిర్యాదు

నేటిశుభోదయ:తలకొండపల్లి, (ఏప్రిల్ 27): అక్రమంగా రేషన్ బియ్యం అమ్మి సొమ్ము చేసుకుంటున్న రేషన్ డీలర్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు విన్నతి.రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలం, జులపల్లి గ్రామంలో రేషన్ డీలర్ పాల్పడుతున్న అక్రమాలపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్న డీలర్ 'నాగులపల్లి వసంత'పై చర్యలు తీసుకోవాలని కోరుతూ, జాలపల్లి గ్రామ సర్పంచ్ కదారి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ సి. నారాయణ రెడ్డి ఐఏఎస్, రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారి (డి సి ఎస్ ఓ) కె. వనజత , కందుకూరు ఆర్డీఓ ఎన్. జగదీశ్వర్ రెడ్డి తలకొండపల్లి తహసీల్దార్ రమేష్ కుమార్ లకు ఫిర్యాదు పత్రాలను అందజేశారు.గత గురువారం (ఏప్రిల్ 23, 2026)న రేషన్ డీలర్, 'అశోక్ లేలాండ్' వాహనం (నెంబర్: ట 10 జణ 1744) ద్వారా సుమారు 21 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ప్లాస్టిక్ బస్తాలలో అక్రమంగా తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకున్నారు. దీనిపై అప్పట్లోనే స్థానిక అధికారులకు ఫిర్యాదు చేశారు. గత కొంతకాలంగా డీలర్ ఇలాగే అక్రమాలకు పాల్పడుతున్నారని,ప్రభుత్వం పేదల కోసం సరఫరా చేస్తున్న బియ్యాన్ని దారి మళ్లించి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదారి శేఖర్ యాదవ్,ఉప సర్పంచ్ ఇంద్రాకంటి శ్రీశైలం గౌడ్, వార్డు సభ్యులు జగదీష్ గౌడ్,రాఘవేంద్ర,శోభ-అశోక్,తిరుపతి,గోవర్ధన్,అశోక్,మధుసూదన్ రెడ్డి,తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.అక్రమాలకు పాల్పడుతున్న సదరు డీలర్‌ను వెంటనే తొలగించి, గ్రామానికి కొత్త డీలర్‌ను నియమించాలని వారు అధికారులను కోరారు

వైద్యాధికారులకు సర్వీస్ రూల్స్ పై శిక్షణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 27 నేటి శుభోదయ :జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు సర్వీస్ రూల్స్ నియమ నిబంధనలు చట్టాలు ఉద్యోగుల సర్వీసులో ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలి డిస్ట్రిక్ట్ ఆఫీసు మ్యానువల్ పై,న్యాయపరమైన సలహాలు సూచనలు చట్టానికి లోబడి ఏ విధంగా పరిష్కరించుకోవచ్చు,కండక్ట్ రూల్స్ కు లోబడి ఎటువంటి చర్యలు తీసుకోవాలి మొదలగు అనేక అంశాలపై శిక్షణను రిటైర్డ్ లేబర్ ఆఫీసర్ యోహాన్ ఇవ్వడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో ఏవో సుమంత్ కుమార్,జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ రవీందర్ డాక్టర్ సికందర్ నాయక్ డాక్టర్ సమత వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

దళిత క్రైస్తవుల హక్కుల సాధనకై మే నెలలో శాంతియుత మహా ర్యాలీ జయప్రదం చేయండి

తిమోతి ఖమ్మం జిల్లా పాస్టర్ ఫెలోషిప్ ఐక్యవేదిక అధ్యక్షులు

ఖమ్మం,ఏప్రిల్ 27(నేటి శుభోదయ):మే నెలలో జరిగే శాంతియుత మహా ర్యాలీ జయప్రదం చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షించాలని ఖమ్మం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఐక్యవేదిక అధ్యక్షులు తిమోతి డిమాండ్ చేశారు.సోమవారం ఐక్యవేదిక అధ్యక్షతన స్థానిక ఖమ్మం నగరంలో ముస్తాఫా నగర్ ఏరియాలో గల ఐక్యవేదిక ఆఫీసు నందు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.రౌండ్ టేబుల్ సమావేశంలో మెయిన్ లైన్ చర్చెస్,ఇండిపెండెంట్ చర్చ్ సి.జె.ఏ.సి,ఎన్.సి.సి,టి.సి.సి, ఏ.ఐ.సి.సి మహాసేన ఖమ్మం ఐక్యవేదిక తెలంగాణ ఐక్యవేదిక ఖమ్మం జిల్లా నాయకులు ఖమ్మం జిల్లా నియోజకవర్గ నాయకులు ఖమ్మం జిల్లా మండల పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు ఖమ్మం టౌన్ పాస్టర్ ఫెలోషిప్ నాయకులు ఖమ్మం జిల్లా క్రైస్తవ నాయకులు యూత్ లీడర్స్ మాట్లాడుతూ..1950 రెసిడెన్షియల్ ఆర్డర్ ను వెంటనే రద్దు చేయాలని వివక్షకు గురవుతున్న ఆర్థికంగా వెనకబడిన క్రైస్తవులకు వెంటనే ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు.దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షణ కోసం మంద కృష్ణ మాదిగతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టాత్మకమైన సభ నిర్వహించుటకు సర్వసభ్య సమావేశంలో చర్చ జరిగిందని తెలిపారు.దళిత క్రైస్తవుల హక్కుల విషయమై ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి క్రైస్తవులు క్రైస్తవేతరులు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ అందరూ ఐక్యతతో మే నెలలో జరిగే శాంతియుత మహా ర్యాలీని ఖమ్మం నగరంలో నిర్వహించుటకు రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలతో కలిసి దళిత క్రైస్తవులందరూ మహా శాంతియుత ర్యాలీ మే నెలలో నిర్వహించడానికి త్వరలో తేదీని తెలిజేస్తామని తెలిపారు.మే నెలలోనే మందకృష్ణ మాదిగ తోనే భారీ సభ నిర్వహించడానికి తేదీలను ప్రకటిస్తామన్నారు.రౌండ్ టేబుల్ సమావేశంలో ఖమ్మం జిల్లా పాస్టర్ ఫెలోషిప్ ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు వేముల సత్యం,జిల్లా నాయకులు మాచర్ల శేఖర్ బాబు,సమన్వయకర్తలు పాపగంటి రాజరత్నం,ఎర్నెస్ట్ పాల్,రాధాకృష్ణ, జిల్లా ప్రార్థన ధూప వేదిక కన్వీనర్ జార్జ్ ముల్లర్,ఖమ్మం జిల్లా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మహాసేన అధ్యక్షులు మశీద సంజీవరావు,ఐక్యవేదిక కోశాధికారి ఎలీషా,ఖమ్మం జిల్లా క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ బాబు,తెలంగాణ ఐక్యవేదిక అధ్యక్షుడు లూకా రాజు,పాలేరు నియోజకవర్గ నాయకులు ఫిలిప్ శ్యాం బాబు,ఖమ్మం పట్టణ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు బాలస్వామి,నగర పాస్టర్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ సురేష్,ఖమ్మం రూరల్ మండలం పాస్టర్ ప్రెసిడెంట్ సంతోష్,వైస్ ప్రెసిడెంట్ రమేష్ పాల్సన్,చింతకాని మండలం అధ్యక్షులు కుమార్,మాజీ అధ్యక్షులు రాజు,సెక్రటరీ బోనకల్లు మండలం అధ్యక్షులు మోహన్,కమిటీ సభ్యులు ఖమ్మం నియోజకవర్గ నాయకులు జగన్,నందిపాటి అభిషేక్, గుడిమల్ల రత్నం నేలకొండపల్లి మండలం నాయకులు ప్రశాంత్,కూసుమంచి మండలం నాయకులు మనీషా, తిరుమలాయపాలెం మండలం నాయకుల అబ్రహం, తల్లాడ మండలం నాయకులు పీటర్,కల్లూరు మండలం నాయకులు భూషణం,మధిర మండలం నాయకులు జాన్,ఎర్రపాలెం మండలం నాయకులు మిషెల్,ముదిగొండ మండలం ప్రసాద్,జూలూరుపాడు మండలం వెంకట్,ఏనుకూరు మండలం ప్రమోద్,ఇతర నాయకులు పాల్గొని ప్రెస్ మీట్ లో మాట్లాడటం జరిగింది వీరితోపాటు ఎన్.సి.సి,టి.సి.సి,ఏ.ఐ.సి.సి,ఆర్.సి.ఎం,సి.ఎస్.ఐ,ఎల్.ఇ.ఎఫ్,బాపిటిస్ట్ చర్చి ఆఫ్ క్రీస్ట్ బిషప్ జాకబ్ రెవ పి.ఎనోష్,ఇతర క్రైస్తవ మత పెద్ద లందరికీ విషయాన్ని తెలియపరచి వారి మద్దతును కోరడమైనదని తెలిపారు.

లేబర్ ఆఫీసర్‌కు సన్మానం

డి బి ఎల్ డబ్ల్యూ ఏ అధ్యక్షులు బొంకూరి కైలాసం

పెద్దపల్లి, ఏప్రిల్-27,నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లేబర్ ఆఫీసర్ రఫీను దళిత బహుజన వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంకూరి కైలాసం బోకేతో సత్కరించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం కార్యాలయ ప్రాంగణంలో జరిగింది. కార్యక్రమంలో భాగంగా రఫీకు శాలువా కప్పగా, అక్కడున్న సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు, జిల్లా మున్నూరుకాపు సంఘం సహాయ కార్యదర్శి ఐద తిరుపతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణికి 128 ఫిర్యాదులు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 27 నేటి శుభోదయ :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 128 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో పాటు జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,డీఆర్డీఓ సాయన్నలకు,డీపీఓ శ్రీనివాస్ రావు,ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ పోరాటంతోనే తెలంగాణ సాధ్యం

కాటేదాన్ లో బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల:ఎస్.వెంకటేష్.



రాజేంద్రనగర్,ఏప్రిల్26(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి కాటేదాన్ డివిజన్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాలతో డివిజన్లోని పలు బస్తీలలో బిఆర్ఎస్ పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవ రజతోత్సవ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని గులాబీ జెండా ఎగరవేసిన కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకటేష్ మాట్లాడుతూ..తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక..మన గులాబీ జెండా!.అలుపెరగని పోరాటంతో రాష్ట్రాన్ని తెచ్చిన జెండా..అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలిపిన జెండా అని వెంకటేష్ గారు కొనియాడుతూ బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు,ప్రజలకుభారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ తల్లి విముక్తికై నెత్తురు మరిగి తన ఎమ్మెల్యే,డిప్యూటీ స్పీకర్ పదవులనుగడ్డి పోచల్లా త్యాగం చేసి..సరిగ్గా 26 ఏండ్ల కింద ఇదే రోజున గులాబీ జెండా చేతబట్టి పార్టీ పెట్టిన రోజు జలదృశ్యం నుండి సుజల దృశ్యం వరకు బీఆర్ఎస్ ప్రయాణం అద్వితీయం..ఆదరణీయం అని అన్నారు.అదేవిధంగా గత పాలకుల 60 ఏళ్ల పాలనలో వలసల తెలంగాణ ఆత్మహత్యల వలన స్వరాష్ట్ర సాధన కొరకుగులాబీ పార్టీ ఆవిర్భావం14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఫలితంగా రాష్ట్ర ఏర్పాటు అయినది అని అన్నారు.అభివృద్ధి పునర్నిర్మాణ బాధ్యతల్లో గులాబీ పార్టీ..వ్యవసాయం,పరిశ్రమలు పెట్టుబడులు,ఉద్యోగాల కల్పనలో,శాంతి భద్రతలలో,జిఎస్డీపిలో,పచ్చదనంలో,భూగర్భ జలాల పెరుగుదలలో,సంక్షేమంలో..దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణని నిలిపింది గులాబీ పార్టీ అని కొనియాడారు.అదేవిధముగా మాయమాటలకి మోసపోయిన తెలంగాణ సమాజానికి అండగా ప్రతిపక్షంగా జనం పక్షంగా నిరంతర పోరాటం సాగిస్తున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.తెలంగాణ ఆత్మగౌరవ బావుటా గులాబీ జెండా..మాది తెలంగాణ అనే ఐడెంటిటీని ప్రపంచ వ్యాప్తంగా సగర్వంగా చెప్పుకునేలా చేసిన కారణజన్ముని కేసీఆర్ స్థాపించిన గులాబీ పార్టీ అని జై తెలంగాణ,జై కేసీఆర్,జై సబితమ్మ,జై కార్తీక్ రెడ్డి నినాదంతో వారి ముగింపు సందేశంలో మరొకసారి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కట్టెద్దాన్ నాయకులు మైసి రెడ్డి,రాము యాదవ్,కొంపల్లి జగదీష్,బాల్ రాజ్ యాదవ్,వెంకటరమణ,ప్రవీణ్,భాస్కర్,మహమ్మద్ సలీం,రాజు,సునీల్,రామకృష్ణ,నవీన్,సింహాద్రి,నాని,రాకేష్ యాదవ్,శశి కుమార్,శ్రీకాంత్ యాదవ్,మహేందర్,శేఖర్, కణేకల్ రెడ్డి,రాంరెడ్డి,ప్రదీప్, మల్లేష్ శ్రీకాంత్ రెడ్డి,రవి,సింహ చలం,కార్తీక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్మల రామకృష్ణ గౌడ్ అద్వర్యంలో ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావదినోత్సవం

శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. :హాపిజ్ పేట్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలోబిఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా సోమవారం రోజు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణుల తో కలిసి హఫీజ్‌పేట్ డివిజన్‌లో పలుచోట్ల పార్టీ జెండా ఎగురవేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ పాలనా తీరు ను ప్రశంసిస్తూ పార్టీ పాలన మళ్ళీ రావాలనే తపన తో ఉన్నారని రామ కృష్ణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శేఖర్ గౌడ్, షేక్ జమీర్, సాబర్, మెహ్రాజ్ ,రాజు, సీతారాం, జాన్సన్, గౌతమ్, నాగేశ్వర్ రావు, రామకృష్ణారావు, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. :గచ్చిబౌలి డివిజన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 26వ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి గచ్చిబౌలి మాజీ వార్డ్ సభ్యుడు రాగం జంగయ్య యాదవ్ , నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాగం హరి శంకర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ, "ఎత్తిన జెండాను ఎప్పుడూ దించకుండా పట్టుదలతో, నిబద్ధతతో ముందుకు సాగుతూ ఎన్నో కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొని చివరకు గమ్యాన్ని సాధించిన మహానేత కేసీఆర్ . దశాబ్దాల పాటు సాగిన స్వరాష్ట్ర ఉద్యమాన్ని విజయవంతం చేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన పార్టీ బీఆర్ఎస్" అని పేర్కొన్నారు. అలాగే పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దారుగుపల్లి నరేష్, అంజమ్మ, రమేష్ గౌడ్, నారాయణ, గోవింద్, గద్దర్ రాజ్, రాజు ముదిరాజ్, శామ్లెట్ శ్రీనివాస్, దర్గుపల్లి పరమేష్, అశోక్ యాదవ్, అనిల్ సింగ్, మధు, ఖాదర్ ఖాన్, మక్బూల్, వెంకట్ రెడ్డి, సురేష్, నర్సింహ, తహర్, మాధవి, భీమ్‌రాజ్, రవికుమార్, సాయిరామ్, ఈ. రమేష్, పి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో పులిహోర వితరణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 27 నేటి శుభోదయ :ఆయా సమస్యలపై అర్జీలు సమర్పించేందుకు ప్రజావాణి కార్యక్రమానికి తరలివచ్చే వారి కోసం సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో పులిహోర వితరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా పులిహోర పంపిణీ చేశారు.వేసవి ఎండలు తీవ్రరూపం దాలుస్తున్న నేపథ్యంలో,ప్రజావాణి కార్యక్రమానికి ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజల కోసం పులిహోర పంపిణీ కార్యక్రమం చేపట్టామని,ప్రతి సోమవారం దీనిని కొనసాగిస్తామని సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ప్రతినిధులు తెలిపారు.కాగా రాజస్థానీ వాకర్స్ గ్రూప్ సౌజన్యంతో చల్లటి తాగునీటిని సమకూర్చారు.ఫోరం ప్రతినిధులను,వాకర్స్ గ్రూప్ బాధ్యులను అదనపు కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,సీనియర్ సిటిజన్స్ ఫోరం,వాకర్స్ గ్రూప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐ & పి ఆర్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి. ముకుందా రెడ్డి ఐఏఎస్‌కు ఘన స్వాగతం

స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ & మ్యాగజైన్స్ ఎడిటర్స్ జేఏసీ ఆధ్వర్యంలో సన్మానం

హైదరాబాద్ నేటి శుభోదయ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ (ఐ & పి ఆర్) కమిషనర్‌గా నియమితులై సోమవారం బాధ్యతలు స్వీకరించిన జి. ముకుందా రెడ్డి ఐఏఎస్ గారికి జర్నలిస్టు వర్గాలు ఘన స్వాగతం పలికాయి. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా ఐ & పి ఆర్ కార్యాలయానికి విచ్చేసిన కమిషనర్‌ను స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ ఎడిటర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మొహమ్మద్ నజీమ్,కో-చైర్మన్ రమావత్ ధర్మా నాయక్, రాష్ట్ర నాయకులు సి. దస్తయ్య, నల్ల యాదయ్యల నాయకత్వంలో కమిషనర్‌కు పూల బొకేతో అభినందనలు తెలియజేశారు.ఆయన కొత్త బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కమిషనర్ జి. ముకుందా రెడ్డి ఐఏఎస్ మాట్లాడుతూ,సమాచార శాఖను మరింత ప్రజలకు చేరువ చేసే దిశగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ పత్రికల ఎడిటర్లు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు.